# నీలాపనిందలు

శ్రీ ప్రయాగ కోదండ రామశాస్త్రి

"ఒక యింటనే పుట్టి, యొకచోట పెరిగి,
ఒక యొడనె చదువుకొని, యొక గదినె యుండి
యెడద లొక్కటి గాగ నెడలేని మైత్రి
నడరు వారల జూచి యవినీతు లనుచు
జెడవాడు వారికే చెప్ప యుక్తంబు ?"

"సామాన్యంగా—స్వానుభవంవల్ల చెబుతున్నాను, ఏసంగతియినా సరే నిజంగానీ అబద్ధంగానీ ఆడవాళ్ళల్లో పడ్డదా అంటే వెలుగూ, గాలీపోలేని ప్రదేశాల్లోకి కూడా మనస్సును మరపింపజేసే వేగంతో అల్లుకుపోతుంది. అంటే... మొగ మెచ్చులకు చెప్పరు, మగవాళ్లకు చెప్పగు. ఏ మధ్యాహ్నమో సాయంత్రమో అమ్మలక్కలంతా ఓ భజనచేసే పూర్వ సువాసిని కొంపలోచేరి లోకాభిరామాయణానికి దిగుతారు. ఓ కవి అన్నాడుగదా స్త్రీని "నీ మనస్సు సముద్రంవలె గంభీరమయిం" దని; నిజమే సముద్రం ఏ అన్యవస్తువును తనలో నిముడ్చుకోలేదు. అలానే ఆత్మరహస్యాలు తక్క తక్కిన వాక్కటొక్కటే కక్కేస్తారు స్త్రీలుకూడా. అదో చెడు అలవాటు" అంటూ మెల్లగా సాగించాడు క్రొత్తరకం ధోరణి ప్రక్కనే గడపమీద పూలుమాల కట్టుకుంటూ కూరుచున్న లక్ష్మివంక మధ్యమధ్య చూస్తూ. లక్ష్మికేమీ అవగతం కాలేదు. "ఏమిటోయ్ రామనాథం! ఇవేళ నూతన కవితావేశం ఏమన్నా పుట్టుకొస్తున్నదా ఏమిటి? ఏడుపు కవిత్వం చెబుతావా? ఎందుకు వచ్చిన కంఠశోష గాని, నైజాం కబుర్లేవో చెబుదూ! ఆ పండితుడన్నావు ఏమీటాఫార్సు" అంటూ బుజం పట్టుకు కదిపింది. "లక్ష్మి, నీవు కాలానికి మైలున్నర వెనకున్నావు సుమా! కొట్టవస్తావా ఏమిటి!" "ఎక్కడెక్కడి మాటలో ఎందుకు? అడిగింది చెప్పరాదూ! ఆ నైజాం ముచ్చట్లు చెప్పమంటే యీహాస్యాలు దేనికి?"

"కబుర్లుకాదు కానీ నీకేం తెలీదు సుమా"

"ఏమిటేగొడవ? ఒకటే రొద! ఏం జరిగిందేం ?"

"ఊఁ—"

"తెలూస్నా! ఏమిటో"

"ఊఁ—ఏమీలేదులే! పోనీ నైజాం కబుర్లే చెబుతాను"

"అలా ఎందుకూ ఇందా కటిసణుగుడంతా దేనికోసరమో చెప్పి—తర్వాత నైజాం ముచ్చట్లు, విజయనగరం వింతలూ!"

"కాదు, ముందర యిదే చెబుతా... ఇంకా ఫ్రెండూ నేనూ 'జాషువ' గారి 'స్వప్న కథ—అనాథ' అనేకావ్యం లైబ్రరీలో కూర్చుని చదువుకొంటూ ఆ యఖండ కవితా ధారకు ఆనందిస్తూ భళీ భళీ అనుకుంటుంటే వచ్చి 'న్యూసెన్స్' ఏమికవిత్వం వాడిమొహంకవిత్వం అసలు బ్రాహ్మడు చెప్పాలిసిన కైత ఏ పంచముడి చేతనో పడితే ఏముంది! ఇలా అధ్వాన్నమై పోతుంది, అని రెండు మూడు తప్పులు చూపించాడు. అతను తప్పులనేవి తప్పులే కాని ఎలా తప్పులన్నా సందర్భం చెప్పమనినా సమాధానం లేదు. అయినా లేదాం ఓ మెత్తని "ఏదన్నా ఓ పద్యం చదివి అర్థం చెప్పం డంటే" ఇదిగో"—"సిరికిం జెప్పడు శంఖ చంక్రయుగముం జేదోయి సంధింపడే, పరివారంబును జీరడు—ఇదీ భాగవతానికల్లా తలమానికంలాంటి పద్యం, దీనికి అంతరర్థం చెబుతా-సిరికిం జెప్పడు శంక, లక్ష్మి దేవికి (తనమనస్సులోని)శంకను జెప్పడు; చక్రయుగముం, చనుదోయిన; చేదోయి సంధింపుడు, ఊఁ—తెలిసిందిగా!; ఏపరి వారంబును జీరడు—అంతాయిలానే వుంటుంది. ఇదోసారి హైస్కూల్లో లెక్చరిస్తే పరమానంద మగ్నులై తన్మయులై పోయారు సభ్యులందరూ!" అన్నాడు దర్జా చెడకుండా. అయ్యో, తమరు ఆంధ్రా రీసెర్చి కమిటీకి అధ్యక్షత వహించడానికి తగుదురండీ. ఏమి! నిజంగా—ముమ్మాటికీ మెచ్చు

కున్నాను. కవిబ్రహ్మ, తిక్కన కవితా స్రవంతినిలో మునిగి తేలి సారభూతమయిన మాగుంటూరు సీమలో గూడ మీపండిత ప్రకాండులు లేనికొరత మెండుగ నుండెనండీ! వచ్చి మీరుంటే మా తెనుగు తల్లి తొల్లింటి యుల్లాస మందుతుంది. అన్నా విధేయత నటిస్తూ. గ్రహించనే లేదు పిచ్చిమొద్దు! ఇలా కొంతసేపు పొగడి జాషువ కవిత్వంలో దొసగులు మొన్న యీమధ్య విమర్శించింది తమ రేనను కొంటూ నంటే ఓ అన్నాడు "అయితే మీపేరేమీ" అని అడగితే తడువు కోనకుండా ఒకపేరు చెప్పాడు. బొత్తాలు లేని చొక్కాలోంచి పొట్టమీద వ్రేలాడే నల్లని చెమట పట్టిన జందంబయటకు కనబడుతూనే వున్నది "ఓహో" అనుకున్నా. "అయితే మీరు బాపట్లలోనా అండి! వుండేది" అన్నాను "అవును. మునుపు." అని త్వరగా పనుంది వెళ్లి వస్తానంటున్నాడు. జారుకునే వ్యవహారంరా అని చల్లని మాటలు చెబుతూ కూచోబెట్టాను.

"ఏమిటిదేం కల్పనా? నిజమా?...నీకవిత్వమంతా నాదగ్గరేనా ఏమిటి—"

"కల్ప నేమిటి—ఇంతలో ఎవరో ముసలి వాడు "ఏమోయ్ రామయ్యా, ఇక్కడ కూచున్నావేమని సీతాయిస్తూ వచ్చాడు. "ఏమండీ వెళ్తారా అన్నాడు మాఫ్రెండ్. "ఏమిటయ్యా" పవిత్రమైన బ్రహ్మకులలలో గరిష్ఠమైన వైదిక కుటుంబంలో పుట్టిన వాణ్ణి—;? అలా అనడమేమిటి? పిచ్చి పేర్లు" అన్నాడా ముసలాయన.

[తలుపు కొట్టబడింది. ఒక వైధవావిడ వస్తుంది...]

విధవ ఏం వస్తే? లేనప్పుడు తిన్నగా వున్నారా? వున్నప్పుడు తేరను కోడానికి! ఉండండి! గదిలోకిపోండి బయట గొళ్లెపెడతాం రాత్రికి ముత్తైదువులను కూడా పిలిపిస్తా.

రామ: ఏమిటమ్మా మళ్లీ పెద్ద దానివిపిచ్చి మాటలాడు తావుదేనికీ? చిన్ననాటి స్నేహితాన ఎప్పుపయినా ఏమన్నా మాట్లాడుకుంటే యిది టమ్మా, మంచి మర్యాదేనేర్చు కున్నావే? చాలు! ఎవరన్నా వింటే నేర్చుకుంటారు.

విధవ: నేర్చుకోరూ? మరి- పరాయి యింటికి వచ్చి పబ్లిక్‌గా.

లక్ష్మి: ఏమండీ అత్తగారూ, ఆపురాణపు శాస్త్రులూ మీరు ఎంతెంత సేపు చెప్పుకుంటుంటారు ఏవేవో!? అందుకు మిమ్మల్నీ అనాలిసిందేనా? ఏదన్నా తప్పువుంటే అనవచ్చు గాని.

విధవ:-అంటావు అనవూ? మరి. నీపని యెట్లావుంది! మూడు పూలూ ఆరు కాయలుగా (?)

రామ:-లేకపోతే ఏమిటండీ! లేని పోని విషయాలన్నీ కల్పించి గోల పెట్టుకోనడమా?

లక్ష్మి:-ఊరంతా గోలపెట్టారు! ఇదా మర్యాద? అందుకే కాబోలు మొన్న వదిన వచ్చినప్పుడు కూడా మన సిచ్చి మాటాడలేదు. రేపటినుంచీ నేనూ చెబుతానుండండి మా అత్తగారూ, పురాణం శాస్త్రుర్లూ అని! ఏం? ఎలా వుంటుంది?

విధవ:-అసలు వాణ్ని రానీ చెబుతాను. కనబడుతుంది. వళ్లు పంబరేగి పోతుంది! అప్పటికిగాని బుద్ధిరాదు.

రామ:-చెప్పండి! వచ్చిందాకా యిక్కడే వుంటా. ఆయనేం అంత బుద్ధిలేనివారు కారు. చూదాం రానీండి.

[స్లిప్పర్ల టకటకా వినబడ్డది. క్షణం—ఓ పాతికేళ్ళ సన్న పాటి నవనాగరికుడు ప్రవేశం.]

నవ:-లక్ష్మీ...హాలో! మిష్టర్ రామనాథం! ఎప్పుడు వచ్చావేమిటి? కులాసాగా వున్నారా?


రామ:-అవునండీ మీతో ఇక మీయింటికి రాదలచుకోలేదని చెబుదామని వున్నా. మధ్యాహ్నమే వచ్చును.

నవ:-(కోటు విప్పి వంకెకు తగిలించడానికి లోనికి పోతాడు. కొడుకును చూచి తల్లి గోల మొదలు పెడుతుంది) ఎందుకనండీ! మీ ఆ బాల్యమైత్రికి అడ్డం

చెప్పడానికి నే నెవణ్నండి? తప్పేమిటి! తప్పకుండా రావలసిందే.

రామ:-ఊరంతా పాడుమోత—

నవ:-(తల్లికి సమాధానంగా...) ఈ ముసలివాళ్లు వుండి చేసే మేలు లేకపోయినా వుండే ఉత్సాహాన్ని, స్నేహాన్ని; సౌమనస్యాన్ని, నీతినీ, జాతినీ సర్వం నాశం చేస్తున్నారు. వీళ్లంతా కలిసి ఒక్కసారి గోతిలో పడ్డా కొరతలేదు. వెధవగోల మాట్లాడితే తప్పా? అలాంటి గుణమే వుంటే ఎవడేమి చేస్తాడు?




వెర్రెత్తిన నిరుద్యోగి:—హైకోర్టు నుంచి సెంట్రలు స్టేషనుకు యేం తీసుకుంటావు.

రిక్షావాలా:—ఐదణాలు సామి.

నిరుద్యోగి:—అబ్బా, నాకు రెండణాలు యిచ్చి నీవు మూడణాలు తీసుకో, యెవర్నన్నా యెక్కేవాళ్లను కుదుర్చు, నేను యీడుస్తా నీబదులు.